JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

డిసెంబరు 2025

క్రీస్తు ప్రేమను ఏ స్థలములో ఏ సమయములో మరువకుండా మరుగుచేయకుండా

## ఔదార్యముగా ఇవ్వుడి!



# ప్రధానద్వారము

## నాకు ప్రియమైన యవ్వనస్థులార!

యేసయ్య నామములో నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! డిసెంబరు నెల వచ్చిందంటేనే ఒక సంతోషం కలుగుతుంది. కారణం, ప్రపంచమంతటా క్రీస్తు జన్మదినాన్ని ప్రతియొక్కరు జరుపుకొనెదరు.

ఈ సంబరాలు ఒక వైపు ఉండినను, మరోవైపు సుమారు 146 కోట్లమందికి కన్నా ఎక్కువమంది జీవించే మన ఇండియా దేశములో ఇంకా ఎన్ని కోట్లమంది ప్రజలు యేసు క్రీస్తు నామమును ఎరుగకుండా వేదనలోను, దుఃఖములోను, అంధకారములోను జీవించుచున్నారు అనే చింత, బాధ ప్రతిరోజు మనలో ఉండవలెను.

సమయము అనుకూలముగా ఉండినను, ప్రతికూలముగా ఉండినను జాగ్రత్తగా దేవుని సందేశమందించు. కారణం అది నా మీద ఉంచబడిన బాధ్యత. సువార్తను నేను ప్రకటించనట్లయితే నాకు అయ్యో అని పౌలు చెప్పినట్లుగా, సువార్తను ప్రకటించే కోరిక ప్రతియొక్క యవ్వనస్థుల యొక్క హృదయముయొక్క రగులుకొని మండవలెను.

ఈ మధ్యకాలములో నిర్వహించబడిన World Cup Semi finalలో ఇండియా జట్టుకొరకు ఆటను ఆడిన జెమీమా యొక్క ఆటను ప్రపంచమే చూసిన ఆశ్చర్యపడినది. దానికన్నా జెమీమా ప్రత్యక్షప్రసారములో సిగ్గుపడకుండా విజయాన్నికి కారణమైన యేసయ్యను హెచ్చించినదానిని, యేసయ్య నామమును ప్రకటించినదానిని అన్ని ఖండాలు చూసి పరవశమొందారు.

అనేకులు పోరాడేటప్పుడు యేసయ్యను పిలుచుటను, విజయము పొందిన తరువాత, ప్రపంచ రంగములో యేసయ్య నామము తాము ఎలా చెప్పగలము అని, నాలోని విశ్వాసము నాలో ఉంటేచాలు అని పలువురు యేసయ్యను తమలోనే ఉంచుకొనే ఈ కాలములో.

నా లోను యేసు, సమస్తము యేసు, నా విజయమే యేసు అనే ప్రపంచ రంగములో బహిరంగముగా ప్రేమతో యేసయ్య నామమును చాటిన శూరురాలు, అనేకులలో నేను కూడా యేసయ్య నామమును నిర్భయముగా ప్రకటించుటకు సాధ్యపడును అనే ఒక విశ్వాసమును ఉద్రేకమును తట్టి లేపినది కళ్ళు తెరిపించినది.

**యవ్వనస్థుడా! ఈ క్రిస్మస్ నెలలో నీవు సంశయించకుండా, పక్కన నిలబడకుండా, ఆలస్యము చెయ్యకుండా విస్తారముగా ఇవ్వవలెను...**

**"సమస్త ఇండియన్లకు యేసు ప్రేమను"!!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్



# No Trendu LGBT

**హేయ్ ఫ్రెండ్స్, బాగున్నారా? సంవత్సరం చివరికి వచ్చేశాము పలు ట్రెండైన విషయములను గురించి ప్రతినెల చూస్తున్నాము. మనకు హానిని కలుగజేయు పనులనుంచి విడిపించబడి ప్రయత్నిస్తున్నాము.**

ఈ నెల కూడ ఒక విషయమును మనము పరిశీలించబోవుచున్నాము. నేటి రోజులలో ట్రెండీగ ఉన్న ఒక Fashion, ఎక్కువగ మనము చుస్తున్న విషయము, low hipలో తాము ధరించియున్న లోపలి దుస్తులు తెలిసే విధంగా డ్రెస్ చేసే ఒక సాంప్రదాయం. దాని యొక్క నిజమైన తత్వం తెలుసుకున్నట్లయితే అది సిగ్గుపడవలసిన ఒక విషయం.

ఈ విషయం ఎక్కడ ప్రారంభమయ్యిందంటే చెరశాలలో. చెరశాలలో ఉండే ఖైదీ, తను ఒక స్వలింగ సంపర్కుడు అనేదానిని తెలియజేయుటకు చెరశాలలో వస్త్రమును అలా ధరించేవారు. అలా వస్త్రము ధరించియున్నట్లయితే ఆ ఖైదీ ఒక స్వలింగ సంపర్కుడు అనే దానిని ఇతర ఖైదీలు తెలుసుకొనెదరు. ఇంక అదే ఉద్దేశముతో ఉండేవారు ఆ పాపములో పాల్గొనెదరు.

ఆ సాంప్రదాయం కొంచెం కొంచెముగా సమాజములోనికి వచ్చింది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం తీవ్రంగా వ్యాపిస్తున్న ఒక విషయం LGBTQ ఏ దేశమును తీసుకొన్నను ఈ విషయం ఎక్కువగా కనబడుచున్నది. ఇందులో ఎక్కువ ప్రభావితమయ్యేది యువకులు మరియు యవ్వనస్థులు. ప్రస్తుతం ఈ పాపమైనది పాఠశాల మరియు కళాశాలలోనికి వచ్చియున్నది.

ఇంకా ఒక మెట్టు వెళ్ళినట్లయితే ఈ పాపమును తెగింపుతో చేయువారికి తమ యొక్క లింగమును మార్చుకొనే యవ్వనస్థులు ఎక్కువ. నాకు ప్రియమైన యవ్వన సహోదరుడా, ఈ పాపము మిక్కిలి క్రూరమైనది. ఎందుకు ఇన్ని రోజులు లేని ఈ విషయం ఇప్పుడు వ్యాపించుచున్నది. అంత్యక్రీస్తు ఉజ్జీవమును నియంత్రించుటకును, తన యొక్క రాజ్యమును ముందుగా తీసుకొని వచ్చుటకును వ్యతిరేకించుచున్నాడు.

అతను ఒక స్వలింగ సంపర్కుడు. కాబట్టి ప్రపంచం మొత్తం తనను ఆమోదించుట కొరకు ఈ విధానాన్ని తీసుకొస్తున్నాడు. ప్రపంచం మొత్తం ఉండే సమస్త దేశములు దానిని ఆమోదించవలెను అనేదాని కొరకు వ్యాపింపజేయుచున్నాడు. ఇంకా చెప్పాలంటే ఈ విషయమును అతను ఇశ్రాయేలు దేశములో ప్రారంభించాడు. ఇశ్రాయేలు దేశములో ప్రతి సంవత్సరం ఈ స్వలింగ సంపర్కులు అని వ్యక్తిగతంగా Pride Parade నిర్వహించబడుచున్నది.

నాకు ప్రియమైన యవ్వన సహోదరుడా సహోదరి ఒక విషయాన్ని అర్థం చేసుకోండి; ఈ పాపములో పాలుపంచుకునే ఒక్కరు కూడ పరలోకమునకు వెళ్ళుటకు సాధ్యపడదు అని లేఖనములో స్పష్టముగా చెప్పబడియున్నది. ఇంకొక విషయము మనల్ని సృజించినటువంటి దేవుని అవమానించుటకొరకు, దేవుని కోపాగ్నిని ప్రేరేపించుటకొరకు సాతాను ద్వారా రూపొందించబడినది ఈ పాపం.

నాకు ప్రియమైన యవ్వన సహోదరుడా సహోదరి ఈ రోజులలో ట్రెండీగా ఈ విషయం దేవుని యొక్క రాజ్యము దేశములో రానివ్వకుండా అడ్డుకోబడుచున్నది. ఒక వేళ నీలో ఇటువంటి తప్పుడైన తలంపులు వచ్చుచుండినట్లయితే దానిని అడ్డుకొనుటకు ప్రయత్నములు మొదలుపెట్టు. పరిశుద్ధాత్ముడు ఎక్కడో అక్కడ విడుదల కలదు. ఇటువంటి పాప పోరాటమునుంచి విడిపించబడవలెను అంటే సమస్త సత్యములోను నడిపించే ఆ పరిశుద్ధాత్ముని ద్వారా నింపబడవలెను.

**ప్రియమైన సహోదరుడా సహోదరి నీ చేతిలోనే బాధ్యత కలదు, మీరు ఈ పాపమును దేశమునుంచి తరుమవలెను. ఈ పాపము మన దేశములో వ్యాపించకుండా ప్రభువునందు పూర్తి నిర్ణయముతో, NO LGBTQ అనబడే ట్రెండును రూపొందించుదాం. ఉజ్జీవమునకు మనము ద్వారములను ఏర్పరచుదాం.**

**- ఇంతటితో ముగియుచున్నది.**


# నూతన ప్రయాణం!



**బెంగళూరు పట్టణములో జన్మించి, చిన్న వయస్సులోనే Reels, Tiktok వంటి సామాజికమాధ్యమాలకు బానిసయి, జగడములు, వివాదాలు అని యవ్వన వయస్సులోనే పాపకరమైన జీవితమును జీవించిన సహోదరుని దేవుడు ఎలా ముట్టి విడుదలచేశారు అనే దానిని అతని వద్ద అడిగి తెలుసుకుందాం!**

## మిమ్మల్ని గురించి చెప్పండి?

నా పేరు మణి అబ్రాహాం. నేను బెంగళూరులో ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగాను. నా యొక్క తల్లిదండ్రులు యేసయ్యను ఎరుగని కుటుంబమునకు చెందినవారు. నాకు 2 అన్నలు ఒక అక్క ఉన్నారు. నా యొక్క పెద్ద అన్నగారికి చిన్నవయస్సులో ఉండేటప్పుడు, కాలు ఉబ్బిపోయి నడువలేకుండా ఉన్నారు. అప్పుడు నా ఇంటికి పక్కన గల క్రైస్తవ కుటుంబికులు, నా యొక్క అమ్మగారివద్ద మీరు ఆలయమునకు వచ్చి ప్రార్థించినట్లయితే మీ యొక్క కుమారునికి స్వస్థత కలుగును అని చెప్పారు. అందువలన నా అమ్మగారు అన్నగారిని తీసుకొని వెళ్ళి ఆలయమునకు వెళ్ళారు. ప్రభువు అన్నగారికి స్వస్థతననుగ్రహించినవెంటనే, యేసయ్యే నిజమైన దేవుడు అనే దానిని ఎరిగి యేసయ్యను స్వంత రక్షకునిగా అంగీకరించి, మమ్మల్నిక్రీస్తుని వెంబడింపజేశారు.



## మీ యొక్క చిన్ననాటి ప్రాయము...

నా అమ్మగారు యేసయ్య మీద ఎక్కువ పట్టుదలకలిగినవారిగా ఉన్నారు. అందువలన ఆలయమునకు తప్పకుండా వెళ్ళేవారు. మమ్మల్ని కూడ అలాగే పెంచారు. కాని నేను చిన్న వయస్సునుంచే మా అమ్మగారి బలవంతముచేతనే ఆలయమునకు వెళ్ళేవాడినే కాని, నా అంతట నేనుగా ఇష్టపడి వెళ్ళినట్లు నాకు జ్ఞాపకం లేదు. ఆదివారం సినిమా వేసేవారు, సినిమా చూసేందుకు వెళ్ళాలి అని ఆ తలంపుగానే ఉండేవాడిని. ఆరాధన ముగిసిన తరువాత అలాగే సినిమా చూసేందుకు వెళ్ళుట, స్నేహితులతో కలిసి ఆట్లాడుటకు వెళ్ళుట అనేదే నా యొక్క జీవితముగా ఉండినది.

## మీ యొక్క పాఠశాల జీవితము గురించి చెప్పండి?

హైస్కూల్ చదివేటప్పుడు నా యొక్క స్వభావములు, మాటలు, ప్రవర్తన వస్త్రధారణ అన్ని మార్పుకు గురయినది. పాఠశాలలోనే class leaderగా ఉండేవాడిని. ఇది నాలో గర్వాన్ని పెంచినది. ఆ భావనను నేను తప్పుగా వినియోగించుటకు ప్రారంభించాను. ఎలా అంటే, నేను చెప్పేదానిని అందరు వింటున్నారు, అలాగైతే leader అంటే మనము చెప్పేదానిని అందరు వింటారు, కాబట్టి నేను ఒక రౌడీ కావలెను అనే తలంపు నాలో కలిగింది. పాఠశాల చదువుతున్నప్పుడే, నా సంచిలో ఎల్లప్పుడు బటన్ కత్తి ఉంచుకొనియుండేవాడిని. సరదాగ నా స్నేహితులను పొడిచేమాదిరి చేసి, నా వద్ద కత్తి ఉంది అనేవాడిని వారి వద్ద చూపిస్తూ ఉండేవాడిని. ఇది నా ఇంటికి తెలియదు. చెడ్డ మాటలు మాట్లాడుట, అందరిని తిట్టుట ఇలాగే నా జీవితము ఉండినది.

నా యొక్క కళాశాల జీవితము ప్రారంభించేటప్పుడు నాకు స్నేహితులు ఎక్కువగా ఉండేవారు. నాలాగే కత్తితో పొడవాలి, కొట్టాలి అనేటువంటి స్వభావము కలిగిన స్నేహితులే నాకు లభించారు. Lockdown రోజులలో ఇటువంటి మూర్ఖపు స్వభావములు ఇంకా క్రమంగా ఎక్కువయ్యింది. ఎక్కడ జగడములు అయినను మేము 2 లేదా 3 మంది కలిసి వారిని

కొట్టుట, నాకు ఎవరైనను నచ్చలేదంటే కావాలని జగడమాడుటతో నా జీవితము గడిచిపోవుచుండెను. ఎల్లప్పుడు నాతో 3 లేదా 4 వ్యక్తులు ఉండేవారు. నా చేతిలో 10 మంది ఉండాలి, నేను పెద్ద రౌడీలకు నాయకుడు కావాలి అని ఒక తలంపు కలిగింది. అందువలన పెద్ద పెద్ద రౌడీలయొక్క చరిత్రను వెదకి చదివి నన్ను నేనే ప్రోత్సహించుకునే వాడిని. అంతేగాక tik tok చెయ్యాలి అనే తలంపు నా యొక్క మనస్సులో ఉండేది. Reelsకి నేను బాగా బానిసగా ఉన్నాను. ప్రతిరోజు reels తీసి నమోదు చేసి దానిని అందరు చూసి like వేసేటప్పుడు నాకు చాలా సంతోషముగా ఉండేది. అందువలన దానిని నేను క్రమంగా చేసేవాడిని.

## సరే… Reels, రౌడియిజం అని ఉండిన మీ యొక్క జీవితము ఎలా దేవుని వైపు తిరిగినది?

నేను పాపకరమైన జీవితము జీవించుచుండేవాడిని, అప్పుడు ఆలయమునకు వెళ్ళి వచ్చాను. కుటుంబ ప్రార్థన, వ్యక్తిగత ప్రార్థన, లేఖన పఠణము ఏదీ లేదు, తప్పదుకాబట్టి ఆలయమునకు వెళ్ళివచ్చేవాడిని. పరీక్ష రోజులు వచ్చేటప్పుడు బయము కొద్దీ ఒక చిన్న ప్రార్థన చేసేవాడిని. కళాశాలకు వెళ్ళేటప్పుడు లేఖనములో ఒక అధ్యాయము చదివేసి వెళ్ళేవాడిని. అంతేగాని ఒక సక్రమమైన ప్రార్థన, లేఖన పఠణం లేదు. యేసయ్యను గురించి ఏదీ నాకు తెలియదు. పేరుకు ఆలయమునకు వెళ్ళివచ్చేవాడిని అంతే.

ఇటువంటి పరిస్థితిలో 2022వ సంవత్సరం అక్కగారి కుమారునికి అనారోగ్యాన్నికి గురయ్యింది, మా పట్టణములో గల అన్ని ఆసుపత్రులకు తీసుకొని వెళ్ళికూడ ఎటువంటి ప్రయోజనం లేదు. ఇందువలన మా కుటుంబమే వేదనతో, దుఃఖముతో ఉండినది. ఆ సమయములో యేసు విడిపించుచున్నాడు పరిచర్యకు ఫోన్ చేసి ప్రార్థించాము. అప్పుడు ప్రార్థించుదాం రండి కార్యక్రమమును గురించి చెప్పారు. మేము క్రమంతప్పకుండా చూచుటకు ప్రారంభించాము. నేను కూడ చూసేవాడిని. మోహన్ అంకుల్ మొదటగా పాపక్షమాపణ కొరకు ప్రార్థించిన తరువాతనే అద్భుతములకొరకు ప్రార్థించేవారు. ఆ రోజు మాత్రం అలా ప్రార్థించిన తరువాత అద్భుతములకొరకు ప్రార్థించేటప్పుడు. రోగగ్రస్తులమీద చేతులుంచి ప్రార్థించండి ప్రభువు అద్భుతము చేయును అని చెప్పారు. నేను నా అక్కగారి కుమార్తె మీద చేతులుంచి ప్రార్థించినప్పుడు, నీ చేతులు తీసివేయి, నీ పాపమే బిడ్డకు అద్భుతము చేయుటకు ఆటంకముగా ఉన్నది అని అంకుల్ చెప్పారు. వెంటనే నేను ఒంటరిగా వెళ్ళి నా యొక్క పాప క్షమాపణ కొరకు నన్ను అప్పగించుకొని ప్రార్థించాను. దాని తరువాత అంతవరకు లేని ఒక సమాధానం నాలో కలిగింది. నా పాపము క్షమించబడింది అని ఒక నమ్మకము కలిగింది. నాకు అలాగే ఆకాశములో ఎగురుతున్నట్లుగా ఉన్నింది. ప్రార్థించుదాం రండి కార్యక్రమమును క్రమంతప్పకుండా చూసి వాక్యమును వినుటకు ప్రారంభించాను. కుటుంబ ప్రార్థన చేయుటకు ప్రారంభించాము. ముఖ్యముగా 10 నిమిషములు కూడ ప్రార్థించని



నేను, గంటలకొలది ప్రార్థించుట అలవరచుకున్నాను. కొన్ని రోజుల తరువాత నాలుమావడిలో నిర్వహించబడిన Igniters campలో కలుసుకున్నాను. 3 రోజులు ఉజ్జీవము మరియు యేసయ్య యొక్క రాకడ గురించి మిక్కిలి స్పష్టముగా నేర్చుకున్నాను. క్రొత్త అభిషేకమును పొందుకొని నా పట్టణమునకు వెళ్ళి పరిచర్య చేయుటకు నన్ను అప్పగించుకున్నాను. దాని తరువాత నా యొక్క జీవితమే కొద్దిగా మారుటకు ప్రారంభించబడినది.

ప్రస్తుతం నేను ఉద్యోగ సమయము తప్ప ఇతర సమయాలలో సువార్త పరిచర్య చేయుచున్నాను. అంతేగాక మా సంఘపు సేవకునితో కలిసి పరిచర్య చేయుటకు ప్రభువు కృపననుగ్రహించారు.

## యవ్వనస్థులకు ఏమి చెప్పుటకు ఇష్టపడుచున్నారు?

యవ్వనస్థులైన మీరు మీ జీవితమును దేవుని కొరకు అప్పగించుకొని, ఆయనకు ఇష్టములేని విషయములను త్రోసివేసి, ప్రభువు యొక్క మాటకు చెవియొగ్గునప్పుడు ఆయనకు తగిన పాత్రగ మిమ్మల్ని వినియోగించును. నా యొక్క జీవితములో నేను దేనిని వదులుకోవాలో దేవుడు ఎదురుచూచుచున్నారో దానిని అప్పగించుకొని ప్రార్థించినప్పుడు ప్రభువు నన్ను కూడ వినియోగించుకొనుటకు ప్రారంభించారు. అదే విధంగా మీకు కూడ చెయ్యును.

**ప్రియమైన యవ్వనస్థులారా! రౌడీ కావలెనని అందుకొరకు ప్రయాసపడిన సహోదరుడు మణి అబ్రాహాము గారిని దేవుడు ముట్టి యేసయ్య కొరకు ధృఢముగా పరిచర్య చేసే ఒక యవ్వనస్థునిగా మార్చుటకు సాధ్యపడినట్లయితే, నేడు ఇటువంటి పలువిధములైన పాపములకు బానిసగా ఉండే మీరు కూడ ఇతని వలే ప్రభువు కొరకు అప్పగించుకొనునప్పుడు మిమ్మల్ని దేవుడు నూతన ప్రయాణమువైపుగా నడిపించును!**



# మేలు చెయ్యండి!

**అతడు (కొర్నేలీ) తన యింటివారందరితోకూడ దేవుని యందు భయభక్తులు గలవాడైయుండి, ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థనచేయువాడు. (అపో 10:23)**

**కొర్నేలీ అనే శతాదిపతికి నిజమైన దేవుడు ఎవరని తెలియకున్నను, దేవుడు అని ఒకరు ఉన్నారు, ఆ దేవుని మీద నమ్మకముంచి, బయముతో నడువవలెను అని అతను ఎరిగియున్నందువలన అతను బీద, దీన ప్రజలకు దాన ధర్మములు చేయుచుండెను. నీ ప్రార్థనలు, నీ ధర్మకార్యములు దేవుని సన్నిధిలోకి చేరియున్నది అని కొర్నేలీవద్ద, దేవుని దూత చెప్పెను. మనము ఇతరులకు సహాయము చేయునప్పుడు అది పరలోకములో దేవునికి ముందుగా వెళ్ళి నిలుచును. కాబట్టి మేలు చేయుటకును ధాన ధర్మము చేయుటకును మనల్ని అప్పగించుకొనవలెను.**

## ఎందుకు మేలు చెయ్యవలెను?

### 1. దేవుని ఆజ్ఞ

బీదలు దేశములో ఉండకమానరు. అందుచేత నేను నీ దేశములోనున్న నీ సహోదరులకు దీనులకును బీదలకును ఆవశ్యముగ నీ చెయ్యి చాపవలెనని నీ కాజ్ఞాపించుచున్నాను. (ద్వితీయో 15:11). ప్రభువు బీద, దీనుల మీద దయ బాధ్యత కలిగిన దేవుడు. అందువల్లనే ఈ ఆజ్ఞను దేవుడు వ్రాసి యుంచియున్నారు. ఒక బీదను అవమానించినట్లయితే, తృణీకరించినట్లయితే మీరు అతనిని సృష్టించిన దేవుని నిందించుచున్నారు అని లేఖనము చెప్పుచున్నది (సామెతలు. 17:5). బీద వారిని తక్కువగా తలంచకూడదు. వారిమీద దేవుడు బాధ్యత కలిగియున్నారు.

### 2. దేవుని అప్పిచ్చువారుగా ఉన్నారు

బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు (సామెతలు 19.17). బీదలకు అప్పిచ్చువాడు ప్రభువుకే అప్పిచ్చుచున్నారు అని దేవుడు చెప్పుచున్నారు.

దశమబాగం, కానుక సంఘమునకు పరిచర్యకు ఇచ్చేటప్పుడు మాత్రమే ప్రభువుకు ఇచ్చుచున్నాము అని అనేకులు తలంచుచున్నారు. ఒక బీదవానికి, ఒక వితంతువుకు, ఒక తండ్రిలేని పిల్లలకు సహాయము చేయునప్పుడు, కష్టాలలో ఉన్న ప్రజలకు మీరు మేలు చేయునప్పుడు ప్రభువు అప్పిచ్చుచున్నారు. బీదవారికి మీరు చేసే ఉపకారములు ప్రభువు మీకు మరల అనుగ్రహించును.

"పరిచర్యకు ఎలా ఒక భాగము ప్రత్యేకంగా ఉంచుచున్నావో, అదే విధంగా బీదవారికి ఒక భాగమును ప్రత్యేకంగా ఉంచు" అని ప్రభువు నాతో చెప్పారు. కాబట్టి నా యొక్క వ్యక్తిగత జీవితములో సరే, యేసు విడిపించుచున్నాడు పరిచర్యలోను సరే కానుకలో ఒక భాగమును పరిచర్యకు, ఒక భాగమును బీదవారికి ప్రత్యేకించి విభజిస్తున్నాము.

అదే విధంగా వ్యక్తిగత జీవితములోను నాకొరకు వచ్చే కానుకలలో ఒక భాగము దశమభాగము, అవసరత కలిగియున్న సేవకులకు ఒక భాగము మరియు ఒక భాగము బీదవారికి విభజించి ఉంచెదను. ప్రభువు ఏ బీదవానికి ఇవ్వమంటారో ఆ వ్యక్తికి నేను అందించెదను. ప్రతి యొక్క క్రైస్తవులు ఇతరులకు మేలు చేయుటకు అలవరచుకొనవలెను. ఏలయనగా ఇది దేవుడు మనకు అనుగ్రహించియున్న ఆజ్ఞయైయున్నది.

## మేలు ఎవ్వరికి చెయ్యవలెను?

### 1. పొందదగినవారికి చెయ్యండి:

మేలుచేయుట నీ చేతనైనప్పుడు దాని పొందదగినవారికి చేయకుండ వెనుకతియ్యకుము. (సామెతలు. 3:27). అందరికి చేయవలెను అని లేఖనము చెప్పలేదు. పొందదగినవారికి చెయ్యవలెను అని లేఖనము చెప్పుచున్నది. ఒకరోజు రెండు చేతులు లేని మనుష్యుడు ఒకరు నన్ను కలుసుకొనుటకు వచ్చారు. ఆయనను చుస్తే ఎవ్వరికైన మనస్సులో జాలి కలుగుతుంది. కాని ఆయనమీద నాకు జాలి కలుగలేదు.

"కుమార్తె వివాహము నిశ్చయించియున్నాను, నేను ఎక్కడికి వెళ్ళి ఉద్యోగము చేయుటకు సాధ్యపడదు, వివాహము కొరకు వచ్చేవారికి భోజనము పెట్టవలెను అందుకు ధనము లేదు అయ్యా" అని ఏడ్చారు. ఎందుకో నాకు ఆయనకు సహాయము చెయ్యవలెను అనే ప్రేరేపణ ప్రభువు అందించనందువలన చిరునామను ఇచ్చి వెళ్ళమన్నాను. క్రిస్మస్ రోజును పురస్కరించుకొని ఒకరి వద్ద ధనమునిచ్చి, ఆయనను గురించి వాకబు చేసి ధనమును ఇవ్వండి అని చెప్పి పంపాను. గ్రామములో వెళ్ళి వాకబు చేసినప్పుడు, "అతని యొక్క పిల్లలకు వివాహము అయ్యి ఎన్నో సంవత్సరములు అయినది, ఆయన యొక్క ఇంట్లో నేడు వివాహము ఏదీ లేదు" అని చెప్పారు. ఆ మనుష్యుడు మోసపుచ్చి ధనమును తీసుకొనుటకు నా వద్దకు వచ్చియున్నారు. అందువల్లనే ప్రభువు నా హృదయమును మూసివేసారు. అందువల్లనే, పొందదగినవారికి చెయ్యవలెను, బీదవారికి సహకరించండి, మోసపుచ్చేవారికి సహాయము చెయ్యకూడదు అని ప్రభువు చెప్పుచున్నారు.

## 2. విశ్వాసుల కుటుంబమునకు చెయ్యండి

కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరియెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారియెడలను మేలు చేయుదము (గలతీ.6:10). జాతి మతము బేదము చూడకుండా ఎవరైనను వారికి అవసరమున్నదా అని చూసి సహకరించండి. విశ్వాసుల కుటుంబికులకును సహాయము చెయ్యవలెను. ప్రత్యేకంగా, యేసయ్యను ఎరిగి క్రొత్తగా రక్షించబడినవారికి ఒక కష్టమైతే, వారికి సహాయము చెయ్యవలెను. ఒక విశ్వాసికి సహాయము చేయుటకు ఎవ్వరు లేకుండా ఉండేటపుడు వారికి మేలు చెయ్యకుండా ఉండేటప్పుడు వారికి మేలు చెయ్యకుండా ఉండినట్లయితే అది పాపము.

అనేక సంవత్సరములకు ముందు ఒక గ్రామమునకు పరిచర్యకు వెళ్ళినప్పుడు, ఒక బీద తల్లిగారు, చదివి ముగించి పలు సంవత్సరములు గడిచి కూడ ఉద్యోగము లేకుండా ఉండిన ఒక యవ్వన కుమార్తె, ఆమె భర్తకు అకస్మాత్తుగా అంధత్వము కలిగినందున ఉద్యోగమునకు వెళ్ళి సంపాదించుటకు సాధ్యపడకుండ, ఎటువంటి ఆదాయము లేకుండా ఉన్నారు. ఇంకో పూట వండేదానికి ఇంట్లో ఒక పిడికెడు బియ్యం లేదు. నేను ఎందుకు జీవించవలెను? సహాయము చేయుటకు బంధువులు ఎవ్వరూ లేరు అని ఆ అమ్మగారు కన్నీటితో చెప్పారు. భారముతో ఆ కుటుంబముకొరకు ప్రార్థించి బయటికి వచ్చేటప్పుడు, ప్రభువు పోషించేవాడు అని చెప్తారే? నేను ఎవరి ద్వారా పోషించెదను?

నిన్నే కదా నేను పంపియున్నాను, నీవు ఇవ్వు అని ప్రభువు చెప్పారు. వెంటనే నేను పాకెటులో ఎంత ఉన్నదో దానిని వారి చేతిలో ఇచ్చి, కలతచెందకుడి! ఇప్పుడు ప్రభువు మిమ్మల్ని పోషించుచున్నట్లు, ఇకమీదట ప్రతిరోజు పోషించును. స్థిరబుద్ధికలిగియుండుడి! అని చెప్పి నేను వచ్చేశాను. కొన్ని నెలలు గడచినతరువాత, "నా కుమార్తెకు వివాహము



అయ్యింది" అని సంతోషముగా వచ్చి చెప్పారు. సంతోషముతో దేవునికి మహిమ చెల్లించారు.

## 3. దేవుని సేవకులకు చెయ్యండి

వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను. (గలతీ. 6:6). ఎవ్వరి ద్వారా వాక్యమును విని ఆశీర్వదించబడుచున్నారో, ఆ వాక్యమును బోధించేవారికి మేలును చేయవలెను. సేవకులకు మేలు చెయ్యవలెను అని లేఖనము చెప్పుచున్నది. మీ గ్రామములో, పట్టణములో ప్రతిగ్రామమునకు వెళ్ళి సువార్త ప్రకటించేవారు. కరపత్ర పరిచర్య చేసేవారు, నడిచి పరిచర్య చేసేవారికి సైకిల్ కొనివ్వవచ్చును. ఒక పూట ఆహారమునందించవచ్చును. ఒక వస్త్రము తీసి ఇవ్వవచ్చును, వారిని పరిచర్యలో ప్రోత్సహించవచ్చును. వాక్యమును మీకు బోధించే బోధకులకు మంచివాటిని పంచి ఇవ్వండి. ప్రభువు యొక్క సేవకులను సారెపతు వితంతువు వలె ఉపచారము చేసి చూడండి, ప్రభువు మిమ్మల్ని అపరిమితంగా ఆశీర్వదించును. అందుకు రాజు మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును. (మత్తయి. 25:40).

## ఎలా మేలు చెయ్యవలెను?

అప్పు చెయ్యకుండా మీ చేతిలో ఉన్నదానిలోనుంచి ఒక భాగమును ప్రభువుకు ఇవ్వండి. మీ దగ్గరలో, సంఘములో ఉండే విశ్వాస కుటుంబములు మరియు మీకు తెలిసిన సేవకులు మరియు మిషనరీల అవసరతలను తెలుసుకొని సహకరించండి. మీతో చదివే సహ విద్యార్థులు ఉండినట్లయితే వారి చదువు కొరకు సహకారమునందించండి. రోడ్డు ప్రక్కల ఉండే బీద దీన ప్రజలకు ఏదైన ఉద్యోగ అవకాశములు కల్పించండి. అలా మీరు చేసేటప్పుదు ప్రభువు మిమ్మల్ని ఎక్కువగా ఆశీర్వదించును.

**ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె), ఈ నెల ఎక్కువగా మేలు చేయుటకును, బీదవారికి సహకరించేటప్పుడు, దేవుని యొక్క హృదయము సంతోషించును. ఈ నెల మాత్రమేకాదు, ఎల్లప్పుడు అవసరమైతే బీదవారికి మనస్ఫూర్తిగా ఇచ్చేకొలది దేవుడు విస్తారముగా అందించును!**



# ఉదారంగా ఇవ్వు!

క్రిస్మస్ రోజులు అంటేనే మిక్కిలి ఆనందము సంతోషము మనకు కలుగును. ఆ కాలం క్రిస్మస్ దగ్గరవుతున్న సమయములో అందరు పండుగరోజులను జరుపుకొనుటకు సిద్ధపడుచున్నారు. కాని అలెక్సంద్ర కుటుంబికులకు క్రిస్మస్ రోజులకైన ఎటువంటి ఉత్సాహము లేదు. ఎందుకనగా ఆ సంవత్సరము వారి యొక్క ఆర్థిక స్థితి బాగాలేదు. ప్రతి నెల అప్పులు లేకుండ గడచుటే మిక్కిలి శ్రమగా ఉంది. ఆ సంవత్సరం క్రిస్మస్ ఎలా జరుపుకొనుట అనే పలు ఆలోచనలు పరుగెత్తుచున్నవి. అయినను పిల్లల ఆశ కొరకు క్రిస్మస్ చెట్టును ఉంచి విద్యుత్తుదీపములచేత అలంకరించారు. పిల్లలు పలు రకాలైన కలలతో, ఏమేమి బహుమానములు కావలెను అనే పట్టికలను





తయారుచేయుచుండుటను చూసి ఇంకా వేదనకరంగా ఉన్నది.

క్రిస్మస్ దగ్గరయ్యే కొలది చింత సొమ్మసిల్లుట కమ్ముకొన్నది. క్రిస్మస్ కి రెండు రోజులకు ముందు వారు బయటికి వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు, వీరు ఆశ్చర్యపడేవిధంగా ఇంటికి ముందుగా చాలా బహుమతుల పెట్టెలు పేర్చబడియున్నది అలెక్సంద్ర అతని యొక్క కుటుంబము చూసి బ్రమించిపోయారు. దానిని ఎంచి చూడలేదు కుటుంబములో ఉండిన ప్రతియొక్క వ్యక్తికి రెండు బహుమతులు ఉంచబడియున్నది. దానిని చూసిన వెంటనే మొత్తం కుటుంబమునకు సంతోషముగాను, క్రిస్మస్ పండుగయొక్క ఉత్సాహము చాలా ఎక్కువయినది. కాని

దానిని ఎవ్వరు ఇచ్చింది? ఎక్కడనుంచి వచ్చింది? అనే వివరములు ఏది వ్రాయబడియుండలేదు. ఆ సంవత్సరం క్రిస్మస్ పండుగను అలెక్స్ తన కుటుంబముతో సంతోషముగా జరుపుకున్నారు.

క్రిస్మస్ పండుగ అంటేనే కొత్త దుస్తులు, బహుమతులు, ఇంటిని అలంకరించుట మరియు రకరకాలైన వంటలను వండి తిని సంతోషించుట అని మన తలంపుకు వచ్చును. అది తప్పు కాదు, కాని క్రిస్మస్ యొక్క నిజమైన సంతోషము పొందుకొనుటలో లేదు. ఇతరులకు ఇచ్చుటలోనే ఉన్నది. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను అని యోహాను 3:16లో చదువుచున్నాము.

## ఈ క్రిస్మస్ రోజులలో యేసయ్య యొక్క ప్రేమను ఎలా ఇతరులకు తెలియజేసేది?



### మేలు చెయ్యండి

మనము సంతోషముగా పండుగను జరుపుకొను ఈ రోజులలో, పలురకాలైన అవసరతలతో ఉండే ప్రజలు మన దగ్గరలోనే ఉన్నారు. మీరు ఉండే ప్రాంతములో మీ దగ్గర కూడ వారు ఉండవచ్చును. అటువంటి స్నేహితులను వెదకి సహాయము చెయ్యవచ్చును. మనకన్నా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు, ఒకవేళ మంచి ఆహారము ఇచ్చి వారిని సంతోషింపజేయవచ్చును. ఆదరణలేని పిల్లలకు ఒక బహుమతిని ఇచ్చి వారిని సంతోషింపజేయవచ్చును. మత్తయి 5:16, "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి".

ఇలా మనము సత్క్రియలను చేసేందువలన దేవుని యొక్క నామమును మహిమపరచవచ్చును. మనము చేసే ఒక చిన్న కార్యము కూడ అనేకులయొక్క జీవితములో పెద్ద మార్పును కలిగించవచ్చును 1 తిమోతి 6:18లో చెయ్యాలి అని పౌలు తిమోతికి ఆజ్ఞాపించుచున్నాడు. లోక మహిమలాగను, ఎరుగనివారిని పౌలు, మనము గొప్పతనము కొరకును, ప్రఖ్యాతులకొరకును చెయ్యకుండా క్రీస్తు ప్రేమను బయలుపరచుటకు మేలు చెయ్యండి.



### సువార్తను ప్రకటించుడి

సువార్తను ప్రకటించుటకు క్రిస్మస్ కాలముకన్నా ఒక చక్కనైన అవకాశము మనకు లేదు. యేసయ్యను ఎరుగని పలు వేలకొలదిమంది మన చుట్టు ఉన్నారు. వారికి ఈ పండుగ రోజులలో మిఠాయిలనో లేదా బహుమతులనో అందించి యేసు క్రీస్తు యొక్క సువార్తను ప్రకటించవచ్చును. మనము విత్తే సువార్త విత్తనము ఖచ్చితంగా ఒకరోజు ఫలితాన్నిచ్చి, మీరు సువార్తను ప్రకటించిన ఆ వ్యక్తి రక్షించబడుటకు ఎక్కువ అవకాశము కలదు. "వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము;" (2 తిమోతి 4:2). మనము లభించే ఈ అవకాశమును వినియోగించి అనేకులకు సువార్తను ప్రకటించుటకు మనల్ని అప్పగించుకొనెదము, "మనకు లభించిన వెలకట్టలేని బహుమతియైన యేసయ్యను అనేకులకు తెలియజేసి, అర్థము కలిగిన క్రిస్మస్ పండుగను జరుపుకొనండి".

ప్రియమైన యువ్వనస్థులారా! ఈ క్రిస్మస్ రోజులలో మనల్ని మేలు చేయుటతో పాటు, సువార్తను ప్రకటించి, దేవుని రాజ్యములో అనేకులను చేర్చుటకు ప్రయాసపడండి. క్రీస్తు జన్మము యొక్క మేలును పొందుకొనిన మీరు ఇతరులకును అందించి ఈ క్రిస్మస్ రోజును సంతోషముగా జరుపుకొనండి!

# నేను ఒక ప్రార్థన వీరుడిని

గడచిన 11 నెలలు పలు రకాలైన ప్రార్థనలను గురించి, ఆ ప్రార్థనలు దేని కొరకు చెయ్యబడింది అని చూశాము. ఈ సంవత్సరము యొక్క చివరి నెలలోనికి వచ్చియున్న మనము, ఈ 12 నెలలు ప్రభువు మనకు చేసిన మేళ్ళకు కోట్ల కొలది కృతజ్ఞతలు చెప్పినను చాలదు. ఈ నెల కృతజ్ఞత ప్రార్థన శీర్షికలో కొన్ని విషయములను మనము చూడబోవుచున్నాము. దేవుడు మనకు చేసిన మేళ్ళకొరకును ఆశీర్వాదములకొరకును ప్రేమ కొరకును కృతజ్ఞతలు తెలియజేయుటే కృతజ్ఞత చెల్లించు ప్రార్థన.




మనము ఎవరికైన ఒక మేలు చేసేటప్పుడు వారు మనకు కృతజ్ఞతలు తెలియజేయవలెను అని ఎదురుచూచుట సాదారణమైనవిషయం. కాని వారు ఎటువంటి కృతజ్ఞత తెలియజేయలేదంటే, అది మనకు బాధ కలిగించేలాగనే, దేవునికి బాధకలుగజేయును. దేవుడు చేసిన మేలు మరచిపోకుండా కృతజ్ఞతకలిగినవారిగా మనము ఉండుట అవసరము.

## లేఖనములో కృతజ్ఞత ప్రార్థన చేసినవారు...

**దావీదు:** పలు కీర్తనలలో ప్రభువు కృతజ్ఞత చెల్లించారు (కీర్త. 107:1-3).

**యెషయా:** 12వ అధ్యాయములో కృతజ్ఞత చెల్లించు పాటను పాడుచున్నారు.

**పౌలు:** పౌలు కొలొస్సయులకు 4:2-లో, "ప్రార్థనయందు నిలుకడగా ఉండి కృతజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండుడి" అని తెలియజేసియున్నారు. ఇంకా కొలొస్సయులు 3:17-లో "మరియు మాటచేతఫ గాని క్రియచేతగాని, మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరటా చేయుడి." అని చెప్పుచున్నారు.

**ఇశ్రాయేలీయులు:** పాతనిబంధనలో ఇశ్రాయేలీయులు ప్రభువు యొక్క చర్యలకు కృతజ్ఞతలు చెల్లించి ప్రార్థన చేసారు, ఉదాహరణకు కీర్తనలు 107-లో, ఇశ్రాయేలీయులు తమ విడుదలను గురించి కృతజ్ఞతలు చెల్లించి ప్రభువుని ప్రశంసించి పాడియున్నారు.

**అప్పుడు యేసు:** అందుకు యేసుపదిమంది శుద్ధులైరి కారా; ఆ తొమ్మండుగురు ఎక్కడ" ఈ అన్యుడు తప్ప దేవుని మహిమపరచుటకు తిరిగి వచ్చినవాడెవడును అగపడలేదా అని చెప్పి నీవు లేచిపొమ్ము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని వానితో చెప్పెను. (లూకా 17:17-19).



ఆ కాలమందు కుష్ఠరోగులు ఇంటినివదిలి, ఊరిని వదిలి దూరంగా ఉండాలి. కుష్ఠరోగమునకు మందులు



కనిపెట్టబడలేదు. వారు స్వస్థత పరచబడినట్లయితే మొదటగా యాజకునివద్దకు వెళ్ళి తమ్మును చూపించుకొని, స్వస్థతపొందినదానిని దృఢపరచుకొనిన తరువాత ఇంటికి వెళ్ళవలెను. అటువంటి ఒక పరిస్థితుల్లోనే ఈ పదిమంది కుష్ఠరోగులు దూరమందు నిలబడి, “బోధకుడా మమ్మల్ని కరుణించుము” అని బిగ్గరగా పిలిచారు. యేసు, ఏది చెయ్యకుండా, “మీరు వెళ్ళి యాజకునికి మిమ్మల్ని కనుపరచుకొనుడి” అని చెప్పారు. వారు నమ్మి వెళ్ళారు. వెళ్ళే మార్గములో వారు శుద్ధులైరి. స్వస్థత పొందుకొనిన తొమ్మిది మంది యాజకునికి తమ్మును కనుపరచుకొని వెళ్ళిపోయారు. కాని అందులో ఒకడు మాత్రము, యేసయ్యా వద్దకు తిరిగి వచ్చి, బిగ్గరగా యేసయ్యా పాదమువద్ద పడి ఆయనకు కృతజ్ఞత చెల్లించారు.

ఆ తొమ్మిది మంది, యేసు వెళ్లమన్నారు అని తలంచి వెళ్ళిపోయియుండవచ్చును; వారికి కృతజ్ఞత చెల్లించవలెనన్న తలంపే రాలేదు. వీరి వలే అవసరాన్నికి ‘ప్రభువా’ అని బ్రతిమలాడుట, తరువాత ఆయనను వదిలి తొలగి దూరముగ పోయిన సమయములు మన జీవితములోను కలిగియుండవచ్చును. మీరు దేవుడు చేసిన అంతులేని మేళ్ళను మరచిపోయిన రోజులు ఉన్నదా? దేవుని పాదమునకు తిరిగెదము. ఆయన పాదములో పడి బ్రతిమలాడి బలులను చెల్లించెదము. స్వస్థత పొందుకొనిన ఇతర తొమ్మిది మందిని యేసు వెదకినట్లు, తమ యొక్క రక్తమునే చిందించి కాపాడుకొనిన మనల్ని నేటికి ఆయన వెదకుచున్నారు. కృతజ్ఞత మరువకుండా ఆ మంచి దేవుని వైపు చూచెదము.


ఈ సంవత్సరము యొక్క చివరికి వచ్చాము. ఈ సంవత్సరం మొత్తం ప్రభువు మన ప్రతియొక్కరి జీవితములోను చేసిన మేలులను తలంచి ప్రభువు కృతజ్ఞత చెల్లించవలెను. నా బలముచేత నేను సంపాదించుకున్నాను, నా జ్ఞానముచేత ఈ విషయాలన్ని చేశాను, అందుకు ఎందుకు ప్రభువుకు కృతజ్ఞత అని తలంచియున్నారా? “యెహోవా కృపగలవాడు ఆయన వాత్సల్యత యెడతెగక నిలుచునది గనుక మనము నిర్మూలము కాకున్నవారము. అనుదినము నూతనముగా ఆయనకు వాత్సల్యత పుట్టుచున్నది నీవు ఎంతైన నమ్మదగినవాడవు.

నేడు, మనము దేవుడు చేసిన మేలులను మరచుటవల్లనే, వ్యర్థ గర్వము, అహంకారము మనల్ని ఆవహించుచున్నది. నాడు మనము ఉండిన పరిస్థితిలో నేడు లేదు. ప్రభువు మనల్ని హెచ్చించియున్నారు. మనముండిన పాత పరిస్థితిని మరచేటప్పుడే, ఇతరుల కన్నా నేను గొప్పవాడిని మన మనస్సు గర్వపడుచున్నది. కావున మనము ప్రార్థించేటప్పుడు, యేసయ్యా మీరు చేసిన మేలులను మరచిపోని కృతజ్ఞత గల హృదయమును నాకు అనుగ్రహించండి అని ప్రార్థించవలెను.

ప్రియమైన యవ్వనస్థులారా!
కృతజ్ఞతగలవారిగా యుండుడి. దేవుడు మీవద్ద
కేవలం కృతజ్ఞతను మాత్రమే
ఎదురుచూచుచున్నాడు. ప్రతిరోజు కృతజ్ఞత
చెల్లించండి. మీ సమస్త ప్రార్థనలకు దేవుడు
సమాధానమునిచ్చును దేవుడు మీతో
ఉండును గాక!!

\- ఇంతటితో ముగిసినది.

# ఉజ్జీవపు విత్తనములు!



## జాన్ బెట్టన్

**గడచిన నెల గొ. అలెగ్జాండర్ డఫ్ గారి యొక్క మిషనరీ పరిచర్యను గురించి చూశాము. ఈ నెల మిక్కిలి ఆపదయైన అడవిమృగములవలె జీవించే ద్వీపములో, భయంకర ఆయుధములతో క్రూరముగ తనను దాడిచేయుటకు వచ్చిన వ్యక్తుల మధ్యలో ధైర్యముగా నిలబడి, ప్రేమ దయ చూపించి తన ప్రాణము పోయినను పోని అని అన్నిటికి భయపడకుండా దేవుని సేవ కొరకు తనను అప్పగించుకొనిన మిషనరీ యొక్క జీవితమును చూచెదము.**

జాన్ బెట్టన్ 1824వ సంవత్సరం, స్కాట్లాండులో జన్మించారు. అతని చిన్నవానిగా ఉన్నప్పుడు వారి యొక్క ఇంట్లో "పరిశుద్ధ స్థలం" అని పిలువబడే ఒక గది ఉండినది. ఆ గదిలో జాన్ యొక్క తండ్రిగారు ఒక రోజుకు 3 సార్లు ప్రార్థించేవారు. తండ్రియొక్క ప్రార్థన జీవితము జాన్ కు సవాళుగా మారింది. జాన్ క్రీస్తుని తన రక్షకునిగా అంగీకరించి, తాను ఒక సువార్తికునిగా మారవలెనని కోరిక కలిగియుండెను.

కిలాస్కో నగరములో రాత్రి కళాశాలలో చేరి చదివారు అక్కడ గల ఒక పాఠశాలలో అధ్యాపకునిగా పని చేశారు. దిగువస్థాయివారికొరకు సేవ చేయుటకు కిలాస్కో నగర మిషనరీ సంస్థలో చేరి, పది సంవత్సరములకు తరువాత ఆయన యొక్క పరిచర్య యొక్క ఫలితమును చూచుటకు సాధ్యపడింది. అనేక త్రాగుబోతులు, ఉద్యోగమును కోల్పోయి సోమరిపోతులుగా ఉన్నవారు, దేవుడిని శపించేవారు అని పలువురిని క్రీస్తు కొరకు ఆదాయపరచారు. ఇన్ని సేవల మధ్యలో తన కళాశాల చదువును కొనసాగించెను. నశించిపోవుచున్న ప్రజలకొరకు ప్రభువు యొక్క సేవ చేయుటకు ఎవ్వరు వెళ్ళుటకు ముందుకురానందువల్లన, "నీవే లేచి నిన్ను అప్పగించుకొను" అని దేవుని యొక్క ప్రేరేపణ చొప్పున, తన యొక్క 34వ వయస్సులో (1858వ సంవత్సరం జాన్ తన భార్యతో కలిసి న్యూహేప్డిలో వెళ్ళుటకు ఓడ ఎక్కి, దీర్ఘకాలిక ప్రయాణము తరువాత మిక్కిలి ఆపదయైన మృగములుగా జీవించిన తాణా దీవికి వెళ్ళారు. ఆపద నిండిన ఈ స్థలములోనే సువార్తకు ఎక్కువ అవసరత ఉంది అని గ్రహించి, మొదటగా ఆ ప్రజల యొక్క భాషను నేర్చుకొని, లేఖనమును తర్జుమా చేసి వారికి చదువుటకు నేర్పించవలెను అని కోరారు. జాన్ ఎదురుచూసినట్లుగా ఏది జరుగలేదు. కొంచెం రోజులలో ఆయన యొక్క భార్య మలేరియా చేత మరణమొందారు. 2 సంవత్సరములకు తరువాత ఆయన యొక్క చిన్న కుమారుడు మరణించాడు. అయినను జాన్ మనస్సు తొట్రుపడకుండా ఆ ద్వీపములోనే పరిచర్య చేయుటకొరకే దేవుడు అతనిని అక్కడికి పంపియున్నట్లు నమ్మారు. భార్యను, కుమారుడిని కోల్పోయి ఒంటరి మనిషిగా నిలబడినను ఆయన ద్వారా తన యొక్క పరిచర్యను వదులుకొనలేకపోయాడు.

ఆ ద్వీపపు ప్రజలు దయ్యములను పూర్వీకుల ఆత్మలను మ్రొక్కేవారు. సహజ మరణం కలదు అనేదానినే ఎరుగకయున్నారు. ఆ గ్రామములో ఎవరు మరణించినను "నీ దేవుడే ఈ మరణమునకు కారణం, అందువలన నిన్ను చంపబోవుచున్నాము" అని జాన్ మీద నింద మోపారు. ఆ ద్వీపపు ప్రజలు సువార్తను అంగీకరించినట్లయితే, తమ యొక్క సమస్త ఆధిపత్యం నశించిపోవును అని అక్కడగల మంత్రవాదులు ఎరిగి, ప్రకృతి వైపరీత్యము జరిగేటప్పుడు, అందుకు మిషనరీలే కారణం అని చెప్పి వారిని హత్య చేయుటకు ప్రయత్నించారు.

జాన్ బెట్టన్ యొక్క పరిచర్య ఆపదలు శ్రమలు నిండినదిగా ఉండినది. ఆయనకు ప్రతిసారి బెదిరింపులు వచ్చినది. నాలుగు సంవత్సరములు శ్రమలు అనుభవిస్తూనే పరిచర్య చేసినతరువాత, విశ్రాంతి కొరకు స్కాట్లాండుకు తిరిగి వెళ్ళారు. అక్కడా పలు ఆలయములకు వెళ్ళి సువార్తను ప్రకటించి తన పరిచర్య యొక్క అవసరతలను చెప్పినప్పుడు, నలుగు యవ్వనస్థులు ఆ ద్వీపములో మిషనరీగా పరిచర్య చేయుటకు తమ్మును అప్పగించుకొన్నారు.



## అనివా ద్వీపములో పరిచర్య

1865 జనవరీలో బెట్టన్, తానాకు దగ్గరలో గల అనివా ద్వీపమునకు వెళ్ళినప్పుడు, అక్కడ పలు ఆపదలు, శ్రమలు ఆయనకు కలిగింది. ఈ ద్వీపములో బెట్టన్ అక్కడి భాషను నేర్చుకొనవలసియున్నది. తానాలో ఆయన నెరవేర్చిన విధములను ఇక్కడకూడా అమలుచేసి సువార్త పరిచర్యను ఆ ద్వీపములో అన్ని చోట్ల చేశారు. విస్తారమైన ప్రజలు యేస్యయను అంగీకరించారు. కాని వీరి యొక్క పరిచర్యకు శత్రువులు ప్రకృతి వైపరీత్యములు ఆటంకముగా ఉండినది. స్నానము చేయుటకును, త్రాగుటకును, బట్టలు ఉదుకుకొనుటకును మంచి నీటి వసతిలేని ఒక ద్వీపముగా ఉండినందువలన, బెట్టన్ ఒక బావి త్రవ్వుటకు ప్రారంభించారు, ఆ గ్రామపు ప్రజలు, "నీటిని వర్షము ద్వారా ఆకాశమునుంచి కురియును; ఈయన మట్టిని త్రవ్వుచున్నాడే, ఇతనికి పిచ్చి పట్టియుండవలెను" అని ఇతనిని చూసి నవ్వారు. బెట్టన్ పూర్తి నమ్మకముతో ప్రార్థనతోను చాలా లోతుకు త్రవ్వారు, ఒక రోజు మట్టి తేమ ఉండుటను చూసి, గ్రామపు ప్రజలు అందరిని బావి దగ్గరకు రప్పింపజేసి, నీటిని తీసి ప్రజలవద్ద చూపించినప్పుడు, ప్రజలు దరు, "ఆహా... ఇది ఏమి ఆశ్చర్యం! మట్టి లోతులోనుంచి వర్షము వచ్చుచున్నది!" అన్నారు. వారు బెట్టన్ వద్ద, "ఇది ఎలా వచ్చింది?" అన్నారు. అప్పుడు ఆయన, "మనకు నీరు లేదు కదా? దాని కొరకు నేను దేవుని వద్ద ప్రార్థించాను. ప్రభువే ఈ నీటిని ఇచ్చారు" అన్నారు. ద్వీపపు నాయకుడు ఆశ్చర్యములో మునిగినవానిగా "యెహోవాయే నిజమైన దేవుడు" అని బిగ్గరగా చెప్పాడు. ఇతను చాలా కాలము చేసిన సువార్త పరిచర్యలకన్నా ఎక్కువ సాధన ఈ బావి చేసింది. విస్తారమైన ప్రజలు ప్రభువు మీద నమ్మకము కలిగి యేసయ్య యొక్క పిల్లలైనారు. పాత వర్షము లేనప్పుడు ప్రజలు బావి నీటిని త్రాగి జీవించేవారు.

1899వ ససంవత్సరం అనివా భాషలో క్రొత్త నిబంధనను విడుదలచేశారు. యేసయ్యను అంగీకరించిన విశ్వాసులతో దేవుని ఆరాధించుటకు ఆలయం అవసరము అనేదానిని గ్రహించి అందరు కలిసి ఉత్సాహముగా ఒక ఆలయమును నిర్మించారు. అనివా ప్రజల యొక్క భాషలో ఒక పాట పుస్తకమును రూపొందించి ముద్రించి అందించారు. 2 అనాథ ఆశ్రమములను నిర్మించారు. ఇక్కడా జన్మించి ఎదిగిన అనేకులు, తరువాత కాలంలో అధ్యాపకులుగా సువార్త సేవకులుగా మారారు.

ఎన్ని శ్రమలు కలిగినను పిలిచినవాడు నిజాయితిగలవాడు, ఆయన యొక్క హస్తము నన్ను నడిపించును నన్ను ఎడబాయడు అని ఆయనను నమ్మి ఉండినట్లయితే ఆయన యొక్క అలసిపోని శ్రమ ఫలితముగా విస్తారమైన ప్రజలు నేటికి క్రీస్తుని మ్రొక్కుచున్నారు. మనము కూడ యేసయ్య కొరకు ఆయన రాజ్యముకొరకు జాన్ బెట్టన్ వలె పూర్తిగా అప్పగించుకొనెదము!

# పతనం నుండి విజయం వైపు ప్రయాణం!!



ప్రియమైన యవ్వన హృదయములకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు!

ఈ లోకములో మనద్వారా సాధ్యపడదు అనే విషయము ఏది లేదు. కాని మనలో చాలా మంది ఒక పనిని ప్రారంభించినవెంటనే, ఓటమినే లేదా పోరాటమో కలిగేటప్పుడు, 'ఇక నా ద్వారా సాధ్యపడదు' అని చెప్పి విజయమును వదిలి వెనుతిరిగెదరు. కాని అందుకు బదులుగా 'ఓటమి, పోరాటమో నన్ను ఏమి చెయ్యబోవుచున్నది' అని తలంచి తెగింపుతో మన పనిలో శ్రద్ధ వహించేటప్పుడు, విజయము మనల్ని వెదకి వచ్చును. అలా అసాధ్యమైనదానిని సాధ్యము అని తలంచి సాధించిన సాధకురాలి యొక్క జీవిత ప్రయాణం...






ఏక్తా భ్యాన్ (Ekta Bhyan) 1985వ సంవత్సరం ఇండియా యొక్క హర్యానా రాష్ట్రములో జన్మించారు. ఇతర పిల్లల లాగానే చదువులో క్రీడలోను మిక్కిలి శ్రద్ధతో పాల్గొంటూ వచ్చెను. 2003వ సంవత్సరం తన యొక్క 17వ వయస్సులో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఆమె యొక్క వెన్నెముకలో బలమైన గాయములు ఏర్పడినది, ఆమె ద్వారా ఇక నడుచుటకు సాధ్యపడదు, జీవితకాలమంతా వీల్ చైరులోనే తాను గడపాలి అనే స్థితి ఏర్పడినది.

ఇది ఆమె యొక్క జీవితములో పెద్ద మార్పును ఏర్పరచినది. 'ఇతరులవలె ఇక నేను నడుచుటకు సాధ్యపడదు; నేను ఏమి చెయ్యలేను' అని తలంచి సొమ్మసిల్లిపోకుండా, సంతోషముతో ఒక నూతన అధ్యాయమును

ప్రారంభించారు. ఆంగ్లములో మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేసి 2011వ సంవత్సరం హర్యానా సివిల్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ శాఖలో సహాయక సంచాలకులుగా సేవలందించుచున్నారు.

2014వ సంవత్సరం క్రీడా రంగంలో కాలుమోపారు. బర్నింగ్ క్లబ్బు మరియు బాడ్మింటన్ క్లబ్బు వంటి క్రీడలలో శిక్షణ తీసుకున్నారు. 2016వ సంవత్సరం బెర్లిన్లో జరిగిన పోటీల్లో ఐపిసి గ్రాండ్ పిరిక్స్ పోటీలో క్లబ్బు బాట్మిడన్ విభాగంలో వెండి పథకం సాధించారు.

2018వ సంవత్సరం జెకర్తాలో నిర్వహించబడిన ఆసియా పారా క్రీడలలో బంగారుపథకం సాధించారు. ఈ సంవత్సరం 2025 ఢిల్లీలో నిర్వహించబడిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ పందెములో, క్లబ్ విభాగంలో వెండి పథకం సాధించారు.

ఇది ఆమె యొక్క తొమ్మిదవ అంతర్జాతీయ పథకం. 2018వ సంవత్సరం వికలాంగులకొరకైన జాతీయ బిరుదులో, 'ఆదర్శవంతమైన వ్యక్తి' అనే బిరుదును పొందారు.



దీనిని చదివే స్నేహితుల్లారా, ఏక్తాయొక్క జీవితము ఒక దుర్ఘటనలో మొత్తం మారిపోయినది. కాని 'నా ద్వారా సాధ్యపడదు' అని ఆమె కృశించిపోయినట్లయితే, నేడు మనము ఆమెని గురించి మనము తెలుసుకొనలేకపోయేవారము.

ఏది కలిగినను నేను ఎదుర్కొనగలను అనే తలంపే ఆమెని విజయబాటకు మార్గనిర్దేశం కావించింది. నేడు మీరు తీసుకొనబోవు నిర్ణయం ఏమి? సాధ్యమగును లేదా సాధ్యముకాదు...
సమాధానము మీవద్దనే...!




# సంచలన వార్తలు!

Hi friends, అందరు ఎలా ఉన్నారు? క్రీస్తు జన్మదినాన్ని జరుపుకొను ఈ నెలలోను మిమ్మల్ని కలుసుకొనుటలో నాకు చాలా సంతోషం! సరే రండి... మనము శీర్షికలోనికి వెళ్దాము.

లేఖనములో యేసు గలిలయ సముద్రమును దాటుకొని ఆ సముద్రము యొక్క ఆ భాగమునందు గల తెగపొలి అనే దేశమునకు వచ్చారు అని చదువుచున్నాము. యేసు నావ నుంచి దిగిన వెంటనే వేలకొలది దురాత్మ కలిగిన ఒక మనుష్యుడు యేసయ్యకు ఎదురుగా వచ్చాడు. ఈ దురాత్మలు, తాను బంధించియున్న ఒక మనుష్యుని తన యొక్క ఇష్టం వచ్చినట్లు నడిపించును. అతనిని సంకెళ్ళచేత కూడ బంధించుటకు సాధ్యపడని విధంగా చేసియున్నది. రాత్రి, పగలు సమాధులలోను, కొండలలోను ఉండి అరుస్తూ ఉండేవాడు.

రాళ్ళచేత తననే గాయపరచుకొనుచుండెను. యేసయ్యను చూచినవెంటనే సాతాను పట్టిన మనుష్యుడు పరుగెత్తి వచ్చి యేసయ్యకు సాగిలపడెను. దయ్యాలు తమను ఆ వైపునుంచి తరిమివేయవద్దని, అక్కడ మేయు చున్న పందుల గుంపులకు తమ్మును పంపమని యేసయ్యావద్ద



వేడుకొనెను. యేసయ్య కూడ ఆ విధంగానే చేసి ఆ మనుష్యుని స్వస్థపరచెను. ఆ మనుష్యుడు స్వస్థత పొందుకొనిన యేసయ్యను వెంబడించేవాడిగా మారెను అనే సంఘటనను చూచుచున్నాము. ఇటువంటి అద్భుతం ఈ కాలములోను జరుగునా ఎంత క్రూరమైన మనుష్యునినైనను యేసు మార్చును అని చెప్పుకొని ఆలోచిస్తున్నప్పుడే, బీహారును కుదిపేస్తున్న GEMS మిషనరీ సంస్థలో ఉండి ఒక సంచలన వార్త లభించింది.

శైలీ అనే నాలుగు సంవత్సరాల చిన్నారి, తల్లిదండ్రిలేని పరిస్థితిలో GEMS మిషనరీ సంస్థకు తీసుకొనిరాబడింది. ఎక్కువగా మాట్లాడని సిగ్గరి ఆమె, క్రీస్తు ప్రేమను చిన్నవయస్సులోనే తెలుసుకొనెను. కాని బంధువులు ఆమెను తంత్రముగా 11 వయస్సులో వారివద్దనుంచి వేరుచేసి వివాహముకొరకైన ఏర్పాట్లను చేశారు. ఇది GEMS మిషనరీ సంస్థకు వేదనను ఇచ్చింది. ఏర్పాటు చేయబడియున్న పెండ్లికుమారుడు ప్రభుత్వ కాంట్రాక్టరు అయినప్పటికి అతను ఒక క్రూరమైన వ్యక్తి, ఒక క్రిమినల్, మోటుతనము కలిగినవ్యక్తి. శైలీని అతను ద్వేషించెను.

అయినను కొన్ని సంవత్సరముల తరువాత అతని యొక్క తమ్ముడు మిక్కిలి వ్యాధిగ్రస్థుడై వారణాశిలో గల బెనారస్ యూనివర్సిటీ ఆసుపత్రిలో పలు వేలకొలది ఖర్చుచేసి కూడ లాభంలేకుండా మందుల చేత ఎడబాయబడ్డాడు. ఇంటికి తీసుకొని వచ్చి రాబడినవ్యక్తికి మాంత్రికుల ద్వారా స్వస్థత లభించుటకు పలు ప్రయత్నములు చేశారు. పరిస్థితి ఇంకా మోసమైనది.



అతను కూడ 'నా తమ్ముడికి స్వస్థత లభించలేదంటే నిన్ను కాల్చి చంపివేస్తాను అనెను. చివరిలో మూడు గంటల సేపు పట్టువదలని ప్రార్థన ఆ కుమారుడిని కాపాడినది. ఆమె యొక్క క్రూరమైన భర్తను మార్చినది. దాని తరువాత వారు ఇద్దరు యేసయ్యకు పరిచర్య చేయుటకు ప్రారంభించారు. సువార్తను ఇతరులకు చెప్పుటవలన పలుమార్లు దాడిచెయ్యబడినను, ఒక సారి తుపాకి ద్వారా కాల్చబడినప్పటికి దృఢముగా సేవలో కొనసాగుచున్నారు.

అప్పుడు తన భార్య యొక్క ప్రార్థన జీవితమును చూసిన శైలీ యొక్క భర్త ఆమె వద్దకు వచ్చి నా తమ్ముడు కొరకు ప్రార్థించు అని అడిగినప్పుడు, నేను ప్రార్థించుటకు సిద్ధం నా యేసు స్వస్థతనిస్తారు, కాని మీరు ఆయుధములను ఇక తియ్యను అని యేసయ్యను వెంబడిస్తాను అని ప్రమాణము చెయ్యండి అని అడిగి ప్రమాణం తీసుకున్నారు.

**అబ్బా... ఏమి ఒక పెద్ద మార్పు చూశారా friends? స్వస్థత మాత్రమే కాకుండా ఒక క్రూరమైనవాడిని సేవకునిగా మార్చివేసినది ఎంత కదా? ఎన్ని పోరాటముల మధ్యలోను విశ్వాసముతో యేసయ్యను వదలకుండా పట్టుకొనియున్నప్పుడు వారి ద్వారా స్వస్థత అందించు వరము మాత్రము కాదు, ఒక మనుష్యుని యొక్క మనస్సును మార్చదగిన అద్భుతము జరుగుచున్నది. ఇటువంటి మార్పును జరిగించేవారిగా మార్చుటకే దేవుడు మనల్ని ఎన్నుకొనియున్నారు. ఏమి మీరు Readyయా friends?**

(సంచలన వార్తలు పూర్తియైనది)




# ప్రార్థించే హస్తముతో

డిసెంబరు 2025

## మద్యపానం

తమిళనాడులో 4,829 టాస్‌మాక్ మద్యపానదుకాణాలు, ఈ దుకాణాలతో పాటు 3,240 బార్లు బాలుర్ ఉన్నాయి. ఈ టాస్‌మాక్ మద్యపాన దుకాణాల ద్వారా ఒక రోజుకి రూ.120 కోట్ల నుండి రూ.130 కోట్లవరకు మద్యపాన విక్రయము జరుగుచున్నది. వారాంతాల్లో అది రూ.140 కోట్ల మొదలుకొని రూ.150 కోట్లుగా ఎక్కువయ్యి యున్నది. పండుగ రోజులలో మద్యపాన విక్రయము ఇంకా 15 శాతం హెచ్చించబడుచున్నది. గడచిన సంవత్సరం దీపావళి మద్యపాన విక్రయం రూ.438 కోట్లుగా ఉండినది. ఈ సంవత్సరం రూ.600 కోట్లకు మద్యపాన విక్రయం చేయుటకు లక్ష్యం దాటుకొని రూ.789 కోట్లకు 85 లక్షలకు మద్యపానము విక్రయం జరిగియున్నది. అనగా, 2025 అక్టోబరు 18-వ తేదీ రూ.230 కోట్ల 6 లక్షలకు, 19-వ తేదీ రూ.293 కోట్ల 73 లక్షలకు, దీపావళి రోజున రూ.266 కోట్ల 6 లక్షలకు అని మొత్తం రూ.789 కోట్ల 85 లక్షలకు మద్యపానము విక్రయం జరిగియున్నది. ఇండియాలో గల 15 వయస్సుకు పైబడినవారిలో, 18.7% మంది పురుషులు, 1.3% మంది స్త్రీలు మద్యపానము సేవించియున్నారు.

### ప్రార్థన విన్నపములు

1. తమిళనాడులో గల మద్యపాన దుకాణాలు పూర్తిగా మూసివేయబడుటకు ప్రార్థించండి.

2. మద్యపానము ద్వారా వచ్చే ఆదాయం శాపమును తీసుకొని వచ్చును అనేదానిని పరిపాలించేవారు గ్రహించి పని చేయుటకు ప్రార్థించుదాం.

3. మద్యపానము చేత కుటుంబములు, బంధుత్వములు చెడిపోవుట జరుగుట ఆటంకపరచబడుటకు ప్రార్థించుదాం.

4. మద్యపానము ద్వారా ఏర్పడే విపత్తులవలన అనేకులు మరణించుట ఆటంకపరచబడుటకు ప్రార్థించుదాం.



## వాతావరణ మార్పు

వాతావరణ మార్పుల వలన ప్రతి యొక్క కాలక్రమములో ప్రతియొక్క ప్రాంతములో జ్వరము వ్యాపించుట సాధారణమైనది. అక్టోబరు, నవంబరు నెలలో ఎక్కువ మోతాదులో వ్యాపించుచున్నది. గడచిన సంవత్సరం ఆగష్టు నెల మొదలుకొని ఏప్రిల్ వరకు కొనసాగింది. ఈ సంవత్సరం జ్వరము మరియు శ్వాసకోశ సంబంధమైన వైరల్ వ్యాధులు వ్యాపించుచున్నది. ఇన్ఫ్లూయేంజా వంటి జ్వరాలు అన్ని రకాల ప్రజలను ప్రభావితం చేయుచున్న పరిస్థితిలో, డెంగ్యూ ప్రభావితం ఎక్కువగుచున్నది. దినసరి 60 మొదలు కొని 70 మంది డెంగ్యూ జ్వరము ద్వారా ప్రభావితమయ్యి చికిత్స పొందుకొనుచున్నట్లు ఆరోగ్యశాఖ చెప్పుచున్నది. ఈ సంవత్సరం ఇంతవరకు 14 వేలకన్నా పైబడినవారు ప్రభావితమయ్యి యున్నారు. ఇంతవరకు 7 మంది ప్రాణాలు కోల్పోయియున్నారు.

### ప్రార్థన విన్నపములు

1. వాతావరణ మార్పులవలన కలిగే రోగములనుంచి కాపాడి, అందరి మీద దేవుని భద్రత కలుగునట్లు ప్రార్థించుదాం.

2. జ్వరము మరియు శ్వాసకోస సంబంధమైన రోగములు రాకుండా ఆటంకపరచబడుటకు ప్రభుత్వము ముందస్తు చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

3. డెంగ్యూ జ్వరము చేత ప్రభావితమయ్యియున్న ప్రతియొక్కరు స్వస్థత పొందుకొనునట్లును, వర్షాకాలములలో డెంగ్యూ క్రిమి ఎవ్వరికి సోకకుండా దేవుడు కాపాడునట్లు ప్రార్థించుదాం.

4. కాలాల మార్పులవలన రోగములు వ్యాపించకుండా ఆటంకపరచబడుటకును, అందరు అంటు రోగములకు తొలగి కాపాడబడునట్లును ప్రార్థించుదాం.



## ఆహార పదార్థాల వెల హెచ్చింపు

అంతర్జాతీయ స్థాయిలో ఇండియా 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా రూపొందించబడియున్న స్థితిలో, 2024వ సంవత్సరములో పలు రకాల నగరములలో తీయబడిన సర్వే చొప్పున ఆహారము కొరకు ధర ఎక్కువగా హెచ్చించబడియున్నది. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారములు లభించుట పెద్ద సవాళ్ళుగా మార్చబడియున్నది ముంబయ్ లో గడచిన 5 సంవత్సరములలో ఆహారపు వస్తువుల యొక్క ధర 65% హెచ్చించబడియున్నది.. 93% ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారము లభించలేదు అనే సమాచారముతో రష్యా ప్రథమస్థానములోను, మన ప్రక్క దేశమైన పాకిస్తానులో 83% ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారము లభించలేదు అనే సమాచారముతో రెండవ స్థానములో, చివరిగా 74% ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారమైన ఇండియాలో లభించలేదు అని ప్రపంచ బ్యాంకు దిగ్భ్రాంతికరమైన నివేదికను జారిచేసింది.


## ప్రార్థన విన్నపములు

1. పలురకాలైన రాష్ట్రములలో ఏర్పడిన భారీవరదవలన ఆహార పదార్థాలు పంటలు వ్యర్థమైపోయినందువలన ఏర్పడియున్న ఆహార కొరత మారుటకు ప్రార్థించుదాం.

2. కరువు యొక్క ఘోరమైన పరిస్థితిలోగల దక్షిణాధిరాష్ట్రాలలో, భవిష్యత్తులో ప్రభువు ఆశీర్వాదకరముగా మంచి వర్షమును అనుగ్రహించి ఆశీర్వదించుటకు ప్రార్థించుదాం.

3. ప్రభువు వర్షమును కురిపింపజేసి రైతుల యొక్క కన్నీటిని తుడిచివేయుటకు ప్రార్థించుదాం.

4. మన దేశం ఆర్థికంగా అభివృద్ధిచెందుటకును ధరలు తగ్గించబడుటకును ప్రార్థించుదాం.





## కల్తీ మందులు

పలు నకిలీ సంస్థలు తప్పుడు మందులను ఇండియాలో విక్రయం చేయుచున్నట్లుగా ప్రపంచ ఆరోగ్యశాఖ సమాచారమందించింది. మధ్యప్రదేశ్ మరియు రాజస్తానులో, 20 పిల్లలు నకిలీ దగ్గు మందు వలన ప్రాణాలుకోల్పోవుట దేశమునే కుదిపివేసినది. గోల్ట్రిప్ దగ్గు మందువలన, డైథిలిన్ గ్లైకాల్ అనే ప్రాణాంతకమైన విషము, కల్తీగా ఉండినది దృవీకరించబడియున్నది. గడచిన 6 సంవత్సరములలో, నకిలీ దగ్గు మందువలన 120కన్నా ఎక్కువమంది పిల్లలు బలియైయున్నారు. దగ్గు మందులలో, మందు పదార్థాలు కరుగుటకు ప్రొపైలిన్ కిలైక్కాల్ గ్లిజరిన్ మరియు సార్బిటాల్ వంటి ద్రావకాలు చేర్చబడును. ఈ ద్రావకాలు తప్పుగా పరిశ్రమలో వినియోగించబడును డై ఇథిలిన్ గ్లైకాల్ నకిలీ ఉండిన ప్రాణనష్టాన్నికి కారణం. ఇది, తీవ్రమైన మూత్రపిండాల నష్టం, నాడి మండల దుష్ప్రభావం, మరియు ప్రాణనష్టాన్ని కలిగించే విషం. మందు ఎగుమతులలో ప్రతిసంవత్సరం 30 బిలియన్ డాలర్, రూపాయలు విలువతో 3 వేల కోట్లు విదేశీ మారకద్రవ్యం వస్తోంది.

## ప్రార్థన విన్నపములు

1. నకిలీ మందులు మరియు వినియోగం తగ్గించుటకు తీవ్రమైన పర్యవేక్షణనందించుటకు ప్రార్థించుదాం.

2. మన దేశములో ఇటువంటి నకిలీ మందులు వెంటనే కనుకొనబడి వాటిని నశించుటకు ప్రార్థించుదాం.

3. నకిలీ మందులు తయారు చేయు సంస్థల యొక్క అనుమతి రద్దు చేయుటకును, ఇందుకు సహకారంగా ఉండేవారు మారుమనస్సు పొందుటకును ప్రార్థించుదాం.

4. నకిలీ మందుల వలన ఇక మీదటా ఎటువంటి ప్రాణనష్టం కలుగకుండుటకు ప్రార్థించుదాం.



Heart Beat

# తప్పుడు ప్రభావం!!

నా వయస్సు 19. నా అక్కగారికి వయస్సు 26. ఆమెకు వివాహమయి 2 పిల్లలున్నారు. నా యొక్క అక్కగారి భర్తకు వయస్సు 30. నేను ఇప్పుడు ఒక కళాశాలలో చదువుచున్నాను. నా యొక్క అక్కగారికి నా అక్కగారి భర్త నన్ను ఒకసారి కళాశాలకు మోటార్ బైకులో Drop చేశారు. అప్పటినుంచి నాకు ఆయన మీద ఒక ఆకర్షణ కలిగింది. అది కొద్ది రోజులకు ప్రేమగా మారింది. నేను ఆయనను నా భర్తగా తలంచుకొని జీవించుచున్నాను. నా అక్కగారికి ఇది తెలిసి నన్ను ఖండించారు. నా తల్లిదండ్రులు నన్ను ఖండించారు. కాని నేను ఆయనను మరచుటకు సాధ్యపడలేదు. నా యొక్క ఇష్టం, తప్పు అని అందరు చెప్పినను, దానిని అంగీకరించుటకు నా మనస్సు సంకోచించుచున్నది. Social Mediaలోను చిత్రాలలోను ఇటువంటి పలు కథలు, వస్తూనే ఉన్నది. నేను జీవించే కాలములో ఇదంతా తప్పు చెప్పుటకు సాధ్యమా? నాకు నచ్చిన జీవితమును నేను జీవించుచున్నాను, ఇలా జీవించాలి అని చట్టం లేదే అని నా స్నేహితులు చెప్పుచున్నారు. పైగా ఇటువంటి సంబంధాల వలన తప్పు ఏమి లేదు నా మనస్సు లోతు చెప్పుచున్నది.

– జూలియట్, చెన్నై.




ప్రియమైన సహోదరి జూలియట్, మీ ఉత్తరం చదువుటకు దిగ్భ్రాంతిగాను కొంచె వేదనకరముగాను ఉన్నది. కుటుంబము అనే అందమైన బంధం, మనము తగ్గించకూడదు. మన యొక్క బంధము పద్ధతులు లక్షణములు కలిగినది. మీ అక్కగారి భర్త మీ చూపుకు తండ్రి స్థానములో ఉంచి గౌరవించాల్సిన బంధం. ఆ అందమైన బంధం ఆకర్షణ, ప్రేమ అని పిలచుట తప్పు, తప్పుడైన చర్య అని చెప్పవలెను. మీ సహోదరి యొక్క భర్త మీద మీకు కలిగిన తప్పుడైన తలంపు ఇచ్ఛ అని చెప్పబడును. అది అసహ్యకరమైనది, ఆపదకరమైనది.

జూలియట్, Social Mediaలలోను, టెలివిజనులలో కూడ ఇటువంటి దృశ్యాలు ప్రసారమవుటవలన, అందులో నటించేవారు చక్కగా నటించుటవలన, అది సరే అని అంగీకరించుటకు సాధ్యపడదు. ఇంకా ప్రతిరోజు ఇటువంటి దృశ్యాలను చూసి తమ జీవితములోను దానిని వెంబడించి జీవించిన పలువురి యొక్క పరిస్థితి, వారి బంధుత్వముల యొక్క పరిస్థితి, ఆపదకరమైన విపత్తులతోను ప్రసారమాధ్యమాలలో వస్తూనే ఉన్నది.



ఒక మగాడిని స్త్రీ మీద ఆకర్షణ కలుగుట సహజం. కాని ఆ సంబంధం వివాహం అనే అందమైన బంధములోనే ముగియవలెను. ఇందుకు బదులుగా, ఈ ఆధునిక సాంప్రదాయములో 60 వయస్సు గల మగాడికి 10 ఏండ్ల చిన్నారి మీద అకర్షణ కలుగుట తప్పు, అది క్రూరమైనది. అదేవిధంగా 40 వయస్సుగల మహిళకు, 15 వయస్సుగల యువకుని మీద ఆకర్షణ కలుగుట ప్రేమ అని చెప్పుటకు సాధ్యపడదు; అది కామం, మోహము ని మిక్కిలి అపఖ్యాతికరమైన చర్య అగును.

ఇప్పుడు ఈ ఆధునిక పద్ధతిలో వ్యక్తిత్వం, అనురాగం, క్రమశిక్షణ, వినయం వంటివి మరువబడి, మృగములకన్నా క్రూరంగా నడుచుకొనుట నాగరికము కాదు, ఆధునికత కాదు, మనుష్యులు తాము ఆలోచనలోను సాంకేతికతలోను Modern Generation, అంతర్జాల ప్రపంచం, AI కృత్రిమ




మేధస్సు అని ఎదుగుతూ అభివృద్ధి చెందినను, దేవుడు సృజించిన అందమైన బంధాలను గౌరవించకుండా, మనస్సుకు నచ్చిన పనులను చేసినట్లయితేనే పలు కఠోరమైన చట్టములు దేశములో వచ్చును.

POCSO చట్టం చిన్నారుల భద్రతకొరకు ఏర్పరచబడినది. ఎందుకనగా చిన్న పిల్లలకు భద్రతకొరకు ఉండవలసిన పెద్దవారు, వారి జీవితమును వేటాడి, నాశనంచేసి, హత్య చేయు స్థాయికి ఇండియాలో పరిస్థితి మారుచున్నది. జూలియట్, ఒకవేళ ఈ పాప చర్యలో మీరు బయటికి వచ్చినట్లయితే, మీకు మరొక జీవితము కలదు.

### ఏమి చేసేది? కొన్ని సహకారములు మీకొరకు...

- మొదటగా మీ తలంపు తప్పు అని ఒప్పుకొనవలెను.
- మీ యొక్క Mind set మారవలెను.
- ఇటువంటి తలంపులను ఆలోచనలను ప్రేరేపించే దృశ్యాలను తప్పించుకోవాలి.
- అక్కగారి ఇంటికి వెళ్ళుట, వారిని చూచుట తప్పించబడవలెను.
- ఇంకా ఇటువంటివాటిని ప్రేరేపించే చెడు స్నేహితులు వదిలి తొలగి ఉండవలెను.
- ఈ తలంపు పాపం, ఈ అశుద్ధమైన చర్యలో నన్ను తీసుకొని పోవును అనే దానిని గ్రహించి, ఈ బానిసత్వము యొక్క తలంపునుంచి విడుదలను పొందుకొనవలెను అని ప్రతిరోజు ప్రార్థించండి.
- యేసు క్రీస్తు మీ పాపములను క్షమించి విడుదలను అనుగ్రహించును.

### ఒకవేళ ఇది తప్పు కాదు అని తలంచి, ఈ పాపమును క్రమేనా కొనసాగించినట్లయితే...

- మీ యొక్క తలంపు చర్యగా మారేందుకు అవకాశమున్నది, ఒక పద్ధతిలేని జీవితమునే జీవించుటకు సాధ్యపడదు.
- మీ సహోదరి యొక్క కుటుంబము విడిపోయి చెదరిపోవుటకు అవకాశమున్నది.
- వారియొక్క 2 పిల్లల యొక్క భవిష్యత్తు శూన్యముగా మారును.
- మీ కుటుంబములో మిమ్మల్ని గెంటివెయ్యవచ్చును. ఎందుకు సమాజమే మిమ్మల్ని అవమానకరముగా మాట్లాడవచ్చును.
- మీ యొక్క చదువును కోల్పోయి, కుటుంబమును కోల్పోయి ఒక అవమానాన్నికి గుర్తుగా మారవచ్చును.
- ఒక దశలో సొమ్మసిల్లిపోయి, విరక్తితో పలు తప్పుడైన నిర్ణయములను తీసుకొనుటకు అవకాశమున్నది.
- ఎటువంటి పాప చర్య, మొదట్లో మధురముగానే ఉండును. కాని ముగింపులో వేదన కన్నీరే మిగులును.
- ఇది ఒక తలంపుగా ఉండేటప్పుడే, దానిని చక్కదిద్దుట మంచిది. లేదంటే అది క్రియారూపంలోనికి వచ్చేటప్పుడు, పెద్ద వేదనలను అవమానములను ఇచ్చును అనేదాంట్లో ఎటువంటి సందేహంలేదు.



**జూలియట్, మీరు కొంచెం ఆలోచించి ఈ పెద్ద గొయ్యినుంచి బయటికి వచ్చుటకు ప్రయత్నించండిక. యేసు క్రీస్తు ఎటువంటి పాపమును క్షమించి ఇంకో జీవితమును అనుగ్రహించును. ఈ తప్పుడైన తలంపునుంచి, యేసయ్య ద్వారా మిమ్మల్ని విడిపించుటకు ఆలోచించి నడవండి!**




ప్రభువైన యేసు మేలు చెయ్యమని చెప్పియున్నారు.
కాబట్టి ఈ క్రిస్మస్ రోజులలో మేలు చేయుటకు మనకు మంచి అవకాశము. కొద్దిమంది మేలు చేయవలెను అని ఇష్టపడతారు, కాని ఎలా చేసేది అని తెలియదు. అటువంటివారికి కొన్ని మార్గములు...

- ఆకలితో ఉన్నవారికి ఆహారమందించుట.
- వెనుకబడిన కుటుంబములకు క్రిస్మస్ బహుమతులను అందించవచ్చును.
- అవసరత కలిగిన పిల్లలకు బహుమతులు అందించవచ్చును.
- వృద్ధులకు మరియు ఒంటరిగా ఉన్నవారిని కలుసుకొని మాట్లాడి, వారికి టీ నీరు లేదా ఆహారము అందించి వారితో సమయము వెచ్చించుట.
- గృహములేనివారికి ఆహారము, దుప్పటి మరియు ఇతర అత్యావసర వస్తులను అందించవచ్చును.

**"మేలుచేయుట నీ చేతనైనప్పుడు దాని పొందదగినవారికి చేయకుండ వెనుకతియ్యకుము".**
(సామెతలు. 3:27) అని లేఖనము చెప్పుచున్నది. మీ ద్వారా చేయుటకు సాధ్యమైనప్పుడు, చెయ్యకుండ ఉండకూడదు అని చెప్పుచున్నది.

మేలు చేయుటకు మీకు బలమున్నప్పుడే, దానిని చేయుటకు తగినవారి చెయ్యుటకు సంకోచించకు అనేదానిని మనకు లేఖనము స్పష్టముగా చెప్పుచున్నది.
1 తిమోతి 6:18 అని పౌలు తిమోతికి చెప్పుచున్నారు.